రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలికి సన్మానం

నీలాదేవిని సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం

ఇచ్చోడ, అక్టోబర్ 3 : రాయిగూడ గ్రామంలో మంగళవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలిగా నియామకమైన నీలాదేవిని ప్రభుత్వ ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఆమె స్వగృహంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెడ్మా విజయ్ ప్రకాశ్, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మూగ శ్రీనివాస్, గుండి రాంకుమార్, గంగారాం, సోయం గంగాధర్, ఎం మహేశ్, రాజేందర్, విశ్వనాథ్, నీలాబాయి పాల్గొన్నారు.

6 నుంచి ఫొటో ఎక్స్ పో ఎగ్జిబిషన్ సదస్సు

పోస్టర్ విడుదల చేసిన ఫొటోగ్రాఫర్లు, ఎస్ఐ శివరాం

తాంసి, అక్టోబర్ 3 : హైదరాబాద్‌లో ఈ నెల 6 నుంచి నిర్వహించే ఫొటో ఎక్స్ పో ఎగ్జిబిషన్ సదస్సును విజయవంతం చేయాలని ఫొటోగ్రాఫర్ల సంఘం మండలాధ్యక్షుడు నరోత్తమ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఫొటో ఎక్స్‌పో ఎగ్జిబిషన్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఎస్ఐ శివరాంతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు కిరణ్, సంతోష్, శ్రీనివాస్, సాయి, ఏఎస్ఐ కేశవస్వామి, నరేశ్, నవీన్ పాల్గొన్నారు.

గణపతి పూజలు చేసిన జాదవ్ అనిల్

బజార్‌హత్నూర్: గణేశ్ మండపం వద్ద సభ్యులతో జాదవ్ అనిల్

బజార్‌హత్నూర్, అక్టోబర్ 3 : మండల కేంద్రంలోని యువ చైతన్య యూత్ గణేశ్ మండపం, సూర్య గణేశ్ యూత్ మండపాలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ మంగళవారం దర్శించుకన్నారు. మండపాల వద్ద గల గణేశ్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి, సర్పంచ్ ఈశ్వర్, ఉపసర్పంచ్ చట్ల విలాస్, ఎంపీటీసీ తిరుమలామురళీకృష్ణ, ఇచ్చోడ ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల కన్వీనర్ నానం రమణ, ఎడ్ల లింగన్న, భూమన్న, చట్ల గజ్జయ్య, శేఖర్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు చంద్రశేఖర్, మడిగె రమేశ్, నాయకులు, సభ్యులు ఉత్తమ్‌సింగ్, మధుకర్, శ్రీనివాస్, జాఫర్‌ఖాన్, రవి, అజయ్, సాయిచైతన్య, మహేబుబ్ పాషా, భోజన్న, జనార్దన్, సల్మాన్, నవీన్, యోగి, అక్షయ్ కుమార్, మారుతి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

జాదవ్ అనిల్‌ను కలిసిన యూత్ సభ్యులు

నేరడిగొండ, అక్టోబర్ 3 : మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు ఆయన నివాసంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను మంగళవారం కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అలాగే గుడిహత్నూర్ మండలం శాంతాపూర్ గ్రామానికి చెందిన మథుర యూత్ సభ్యులు కలిసి సన్మానించారు. వచ్చే ఎన్నికల్లో తామంత మీ వెంటే ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గుడిహత్నూర్ సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు తిరుమల్‌గౌడ్, నేరడిగొండ ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, యువజన సంఘాల సభ్యులు పట్టెపు లక్ష్మణ్, బొల్లి రాజు, సుమన్, రవి, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఉట్నూర్, అక్టోబర్ 3 : ఉట్నూర్‌లోని కుమ్రంభీం కాంప్లెక్స్ నందు గల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బానోత్ హరిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జువాలజీ-1, బోటనీ-1, కంప్యూటర్‌సైన్స్-1, ఫిజిక్స్-2 ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హత పీజీసెట్, నెట్, పీహెచ్‌డీ కలిగి ఉండాలని అర్హులైన అభ్యర్థులు ఈ నెల 4 నుంచి 7వ తేదీవరకు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని, 9న ఉదయం 10 గంటలకు నిర్వహించే డెమోకు హాజరుకావాలని సూచించారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

● బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్

బోథ్, అక్టోబర్ 3: బీఆర్ఎస్ హయాంలోనే మారుమూల ఆదివాసీ గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ తుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని పార్డీ(బీ) గ్రామ పంచాయతీ పరిధిలోని టీవీటీ నుంచి పరుపులపల్లె వరకు ఐటీడీఏ నిధులు రూ.10లక్షలతో చేపడుతున్న గ్రావెలింగ్ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పరుపులపల్లె గిరిజనుల సమస్యను గత పాలకులు పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ సర్కారు గ్రామాలకు మౌలిక వసతులు కల్పించడానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అనంతరం ధన్నూర్(బీ) గ్రామంలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌లు జుగ్నాక్ మారుతి, గంగాధర్, ఎంపీటీసీ శంభు, మిగతా గ్రామాల ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

గొల్లాపూర్, మామిడిగూడెం గిరిజనులకు బీఆర్ఎస్ కండువాలు కప్పుతున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

మండలంలోని గొల్లాపూర్, మామిడిగూడెం గిరిజనులు, సర్పంచ్ పంద్రం పార్వతీబాయి, గ్రామ పటేల్ గంగాధర్ మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులకు ఎంపీపీ తుల శ్రీనివాస్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చూసి తాము పార్టీలో చేరుతున్నట్లు ఆదివాసీ గిరిజనులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మద్దతుగా గిరిజనులు పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి తోడ్పాటునందిస్తామని ప్రకటిస్తున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

న్యాయవాది మృతి పట్ల సంతాపం

బోథ్, అక్టోబర్ 3: ఆదిలాబాద్‌కు చెందిన సీనియర్ న్యాయవాది బెజ్జంకి హనుమంత్‌రావు మృతి పట్ల బోథ్ బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం సంతాపం ప్రకటించారు. కోర్టులోని బార్ అసోసియేషన్ గదిలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వామన్‌రావ్ దేశ్‌పాండే, ప్రధానకార్యదర్శి పంద్రం శంకర్, న్యాయవాదులు సుభాష్, రూపేందర్‌సింగ్, ఆడెపు హరీశ్, దమ్మాపాల్, కుమ్మరి విజయ్, జమీర్ పాల్గొన్నారు.



బోథ్‌లో మౌనం పాటిస్తున్న న్యాయవాదులు

దివ్యాంగుల ఐక్యవేదిక కార్యవర్గం

మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు ఎండీ సలావుద్దీన్

ఉట్నూర్, అక్టోబర్ 3 : ఉట్నూర్ మండల దివ్యాంగుల ఐక్యవేదిక కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నామని మండలాధ్యక్షుడు ఎండీ సలావుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యక్షుడిగా జకబ్, కోశాధికారులుగా సంచల రమేశ్, సభ్యులు గోకుల్, సుదర్శన్, ప్రశాంత్, లక్ష్మణ్, అలీ, సుభాష్, రామారావును ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

చెరువులో చేపల పిల్లలు వదిలిన అధికారులు

ఇంద్రవెల్లి, అక్టోబర్ 3 : మండలంలోని ఏమాయి కుంట గురుదేవ్ చెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అధికారులు 30వేల చేపల పిల్లలు వదిలారు. కార్యక్రమంలో మత్స్య శాఖ ఫీల్డ్ మ్యాన్ సురేశ్, సర్పంచ్ జాదవ్ లఖన్‌సింగ్, మత్స్య శాఖ సిబ్బంది వినోద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురుదేవ్ చెరువులో చేపల పిల్లలు వదులుతున్న మత్స్య శాఖ అధికారులు

ఆరోగ్యశ్రీతో పేద కుటుంబాలకు మేలు

తాంసి, అక్టోబర్ 3 : ఆయుష్మాన్ భవ ఆరోగ్యశ్రీ కార్డులతో పేద కుటుంబాలకు మేలు జరుగుతుందని ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్ మిత్ర జిల్లా ప్రతినిధి సిరిగిరి విశ్వనాథ్ అన్నారు. మంగళవారం తాంసి పీహెచ్‌సీ పరిధిలోని బండల్‌నాగాపూర్, కప్పర్ల గ్రామాల్లో ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరూ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ కార్డులను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సదానందం, గంగుల వెంకన్న, పంచాయతీ కార్యదర్శి, నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ఇచ్చోడ, అక్టోబర్ 3 : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డాక్టర్ సాగర్ అన్నారు. మండల కేంద్రంలోని టీటీడబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాలలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. 67 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజ్‌కిరణ్ రెడ్డి, ఏఎన్ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

మట్టిరోడ్డు మరమ్మతు పనులు పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి దినేశ్

నార్నూర్, అక్టోబర్ 3 : వర్షాలతో బురదమయంగా మారిన మట్టిరోడ్డుకు మరమ్మతులు చేపట్టామని పంచాయతీ కార్యదర్శి దినేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు వెళ్లే రహదారికి మరమ్మతులు చేయించారు. దవాఖానలోని ప్రాంగణంలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దవాఖానకు వచ్చే రోగులకు ఇబ్బంది కలుగకుండా మరమ్మతు చేయించామన్నారు. ఆయన వెంట పంచాయతీ సిబ్బంది ఉన్నారు.